ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
Bullet Edition
బుధవారం 31 డిసెంబరు 2025 www.prajaswaramdailly.com 4 pm

# కోతుల దాడి భయం... జారి పడి మహిళ మృతి



**శంకరపట్నం(కరీంనగర్), ప్రజాస్వరం**
ఓ మహిళ .. కోతులు ఇంట్లోకి చొరబడతాయేమోననే భయంతో జారిపడి మృతి చెందింది. ఈ ఘటన కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం లింగాపూర్‌లో చోటుచేసుకుంది. గ్రామసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కేసిరెడ్డి విమల (59) అనే మహిళ ఇంటి ముందు బుధవారం ఉదయం కోతులు బీభత్సం సృష్టించాయి. ఇంట్లోకి చొరబడతాయేమోననే భయంతో కోతులను వెళ్లగొట్టేందుకు మహిళ ప్రయత్నించారు. ఈ క్రమంలో ఆమె ఒక్కసారిగా అదుపుతప్పి ఇంటి ముందున్న గచ్చు నేలపై పడ్డారు. తలకు తీవ్ర గాయాలవడంతో చికిత్స నిమిత్తం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. ఈ ఘటనపై పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు.



# ఏఐసీసీ మహిళా కాంగ్రెస్ నేషనల్ సెక్రటరీగా అదిత

**ఢిల్లీ , ప్రజాస్వరం**
ఏఐసీసీ మహిళా కాంగ్రెస్ నేషనల్ సెక్రటరీగా అదిత నియమితులయ్యారు. తెలంగాణకు అదితను అధిష్టానం నియమించింది. గతంలో బీహార్, పాండిచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులకు.. జాతీయ అబ్జర్వర్ గా పని చేశారు.



# హరీష్‌రావును కలిసిన మాజీ డిప్యూటీ స్పీకర్

## బీఆర్ఎస్ పార్టీ శాసనసభాపక్ష ఉప నేతగా మాజీ మంత్రి

మెదక్ డిసెంబర్ 31 (ప్రజా స్వరం)బిఆర్ఎస్ పార్టీ శాసనసభాపక్ష ఉప నేతగా మాజీ మంత్రి హరీష్ రావు నియామకం తెలిసిందే.. ఈ సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ శాసన సభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ల ను నియమించారు. శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ శాసనసభాపక్ష ఉప నేతగా మాజీ మంత్రులు హరీశ్ రావు ని నియమించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి మాజీ మంత్రి హరీష్ రావు ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.




# నట్టల మందు పంపిణీ

**రామాయంపేట. డిసెంబరు 31.( ప్రజాస్వరం)**
మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాలలో జీవాలకు నట్టల మందు పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ స్రవంతి ఉపసర్పంచ్ బాబు నాయక్ ప్రారంభించారు. ప్రభుత్వం గొర్రెలు, మేకలు ఆరోగ్యంగా ఉండాలని ఉచితంగా నటుల మందు పంపిణీ చేస్తుందని ఈ అవకాశాన్ని గొర్రెల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కొత్త రాజేందర్ గుప్తా, బిక్షపతి, సుధాకర్ రెడ్డి, జెత్య నాయక్, అలీ,తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఉద్యోగులకు

# తీపికబురు



**హైదరాబాద్, ప్రజాస్వరం**
తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు సర్కారు తీపికబురు చెప్పింది. ఉద్యోగుల బకాయి బిల్లులకు రూ. 713 కోట్ల విడుదల చేసింది. నెలకు రూ. 700 కోట్లు చొప్పున విడుదల చేస్తామని గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఉద్యోగుల గ్రాట్యుటీ, జీపీఎఫ్, సరెండర్ లీవుల బకాయిలకు నిధుల విడుదలయ్యాయి. ఈ నిధులతో రిటైర్డ్, సర్వీసులో కొనసాగుతున్న ఉద్యోగులకు సంబంధించిన గ్రాట్యుటీ, జీపీఎఫ్ సెటిల్‌మెంట్లు, సరెండర్ లీవ్ బెనిఫిట్లు, అడ్వాన్స్ బిల్లులు, వైద్య రీయింబర్స్‌మెంట్ వంటి బకాయిలు క్లియర్ కానున్నాయి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు ఈ నిధులను విడుదల చేశారు.

**బకాయి బిల్లులు రూ.713 కోట్లు విడుదల**

**నెలకు రూ. 700 కోట్లు చొప్పున విడుదల చేస్తామని గతంలో ప్రభుత్వం హామీ**



# యూరియా కోసం రైతులు ఎవరు ఆందోళన చెందొద్దు

## రైతులకు సరిపడా యూరియా ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉంది...

**మెదక్ డిసెంబర్ 31 (ప్రజా స్వరం)**
జిల్లాలో ఉన్న అన్ని ఫర్టిలైజర్ దుకాణాల్లో యూరియా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ తెలిపారు. అక్టోబర్ 2025 జనవరి 26 సంవత్సరానికి మన జిల్లాకు 12 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరముందని రాష్ట్రానికి ప్రతిపాదనాలు పంపమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 30 వరకు మెదక్ జిల్లాకు 12663 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, 8000 మెట్రిక్ టన్నుల యూరియా రైతులు ఇప్పటి వరకు కొనుగోలు చేయడం కూడా జరిగిందన్నారు. ఇంకా జిల్లాలో 4000 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, జిల్లాలో మన అవసరానికి మించి యూరియా జనవరి కి కూడా రాబోతుందని రైతులు గమనించాలని పేర్కొన్నారు. రైతులు యూరియా దొరకదేమోనని ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు

# గిగ్ వర్కర్స్ సమ్మె

**- లక్షా 50వేల మంది ఆందోళన**

విలేకరుల బృందం, ప్రజాస్వరం
డెలివరీ యాప్‌లలో అమలు చేస్తున్న 10 నిమిషాల ఫాస్ట్ డెలివరీ ఆప్షన్‌ను వెంటనే తొలగించాలని, అలాగే పాత పేఔట్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ గిగ్ వర్కర్లు బుధవారం దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ యాప్ బేస్డ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ( ఐఎఫ్ఏటీ ) ఆధ్వర్యంలో జరిగిన ఈ సమ్మెకు పెద్ద ఎత్తున స్పందన లభించింది. సమ్మెలో లక్షా 50 వేల మంది వరకు పాల్గొనే అవకాశం ఉందని పేర్కొంది. దీని ప్రభావంతో పీక్ అవర్స్‌లో డెలివరీ సేవలు తీవ్రంగా అంతరాయం కలగనున్నట్లు కార్మిక సంఘాలు హెచ్చరించాయి.

# వరంగల్‌లో హై టెన్షన్

**ఛత్రపతి శివాజీ విగ్రహానికి నిప్ప**

**వరంగల్, ప్రజాస్వరం :**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బందనపల్లి గ్రామంలో తీవ్ర ఉద్రిక్తతకు చోటు చేసుకుంది. ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు తగుల బెట్టడం కేవలం ఒక విగ్రహం ధ్వంసం మాత్రమే కాకుండా, ప్రజల సెంటిమెంట్లను దెబ్బతీసే చర్యగా మారింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో రాజకీయ వాతావరణం అప్పుడే వేడెక్కిన తరుణంలో, ఈ దుశ్చర్య గ్రామంలో అశాంతికి ఆజ్యం పోసింది.

# రూ.20,668 కోట్లతో జాతీయ రహదారుల ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్

**ఢిల్లీ, ప్రజాస్వరం**
రెండు జాతీయ రహదారుల ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.20,668 కోట్లతో జాతీయ రహదారుల ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రెండేళ్లలో నాసిక్-షోలాపూర్ కారిడార్ నిర్మాణం పూర్తి చేయడంతో పాటునాసిక్-షోలాపూర్ కారిడార్‌ను కర్నూలు, కడప చెన్నైవరకు విస్తరణ చేపట్టనుంది.

# ప్రీ ఫీజిబులిటీ రిపోర్ట్‌ను ఆమోదించని సీడబ్ల్యూసీ

## మంత్రి ఉత్తమ్...బీఆర్ఎస్ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు సర్వనాశనం

## హరీశ్‌రావు ఏదో లేఖ చూపించి దుష్ప్రచారం అని మండిపాటు



**హైదరాబాద్, ప్రజాస్వరం**
పోలవరం-నల్లమలసాగర్ ప్రి ఫీజిబులిటీ రిపోర్ట్ ను సీడబ్ల్యూసీ ఇంకా ఆమోదించలేదని మంత్రి ఉత్తమ్ అన్నారు. హరీశ్‌రావు ఏదో లేఖ చూపించి దుష్ప్రచారం చేస్తున్నారని తెలంగాణ నీటి హక్కులను కాపాడుతున్నామన్నారు. ఇవాళ ఒక చానల్ తో మాట్లాడిన మంత్రి బనకచర్లను అడ్డుకునేందుకు కేంద్రానికి ఎన్నోసార్లు ఫిర్యాదు చేశామని తెలంగాణ నీటి హక్కులను ఏపీకి తాకట్టు పెట్టింది కేసీఆరేనన్నారు. గోదావరి, కృష్ణానీళ్లు ఆంధ్ర వాడుకుంటే తప్పేంటని కేసీఆర్ మాట్లాడలేదా? అని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో సాగునీటి ప్రాజెక్టులను సర్వనాశనం చేశారని ఫైర్ అయ్యారు. పాలమూరుకు 45 టీఎంసీలకే ఒప్పుకున్నాం అన్నది అవాస్తవం అని సీడబ్ల్యూసీ అభ్యంతరాల కారణంగా మొదటి విడతలో 45 టీఎంసీలు అడిగామన్నారు. రెండో విడతలో 45 టీఎంసీలు ఇవ్వాలని లేఖ రాశామన్నారు. కాంగ్రెస్ ఐదేళ్ల పాలనలో సాగునీటి రంగంలో తెలంగాణ ముఖ చిత్రం మారుస్తామన్నారు. నిన్న తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ అనుమతులు జారీ అయ్యాయని తెలంగాణ రాష్ట్ర అభిప్రాయం తీసుకోకుండానే సీడబ్ల్యూసీ అనుమతులు ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.




యూరియా కోసం అన్నదాతల ఇబ్బందులు పడుతున్నారు.. వేకువ జామున 3 గంటల నుంచే రైతు సేవా కేంద్రం వద్ద పడిగాపులు పడుతున్నారు. ఖమ్మం జిల్లా కొణిజర్లలో ఈ దృశ్యం కనిపించింది.
ఖమ్మం, ప్రజాస్వరం